విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 24 మార్చి, 2024

అంగన్‌వాడీ నిర్వాహకురాలికి మెమో జారీ

విశాలాంధ్ర-అవుకు: మండలం లోని కాశీపురం అంగన్వాడి నిర్వహకురాలు సావిత్రికి మెమో జారీ చేసినట్లు ఐసిడిఎస్ రెండవ సెక్టార్ పర్యవేక్షకురాలు శివమ్మ తెలిపారు. శనివారం ఆమె మండలంలోని కాశీపురం అంగ న్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న కాశీపురం గ్రామ అంగన్వాడి నిర్వహకురాలు సావిత్రికి మెమో జారీ చేశామన్నారు. విధులపట్ల నిర్లక్ష్యం వహించడమేకాక రిజిస్టర్, చిన్నారులకు పంపిణీ చేసే రేషన్, గుడ్లు, మరుగుదొడ్ల పరిశుభ్రతను సక్రమంగా పాటించడం లేదని నిర్ధారణ కావడంతో మెమో జారీ చేశామన్నారు. మూడు రోజుల్లోగా వివరణ ఇవ్వాలని అన్నారు. అంగన్వాడీ నిర్వాహకులు చిన్నారులకు పంపిణీ చేసే పౌష్టికాహారంపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు.

మేమంతా సిద్ధం బస్సు యాత్రను జయప్రదం చేయండి

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్‌: మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్రను విజయవంతం చేయాలని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయం నందు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 28వ తేదిన సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా మేమంతా సిద్ధం పేరుతో బస్సు యాత్ర నంద్యాలకు రానున్న సందర్భంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటనను, మీటింగ్‌కు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాబోయే ఎన్నికల్లో గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని, పార్టీ ప్రతి కార్యకర్త సైనికుడిలా కదం తొక్కి వైసీపీ ప్రభుత్వం ఈ ఐదు సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమం, అభివృద్ధి గురించి శ్రీశైలం నియోజకవర్గంలో మనం చేసిన మంచి గురించి, సాగు నీరు విషయంలో రైతులకు అండగా నిలబడ్డ విషయం గ్రామాలలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గ నాయకులు శిల్ప భువనేశ్వర్ రెడ్డి, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

విశాలాంధ్ర - వెలుగోడు : మండలంలోని వేల్పనూరు గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్నారనే సమాచారంతో వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్‌ఐ భూపాలుడు తెలిపారు. అతని నుంచి 35 లిక్కర్ బాటిళ్లు స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఎన్నికల నియమావళికి లోబడి విధుల నిర్వహణ

విశాలాంధ్ర - రుద్రవరం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళికి లోబడి విధులు నిర్వహించాలని ఫ్యామిలీ ప్రోగ్రాం జిల్లా నోడల్ అధికారి జగదీష్ చంద్రారెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ప్రతి గదిని పరిసరాలను, సిబ్బంది నిర్వహణ, హాజరు పట్టిని పరిశీలించారు. అనంతరం ఆయన సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో ఆరోగ్య కేంద్రంలో రాజకీయ పార్టీ నాయకుల ఫోటోలు కానీ, ఆయా పార్టీలకు చెందిన గుర్తులు కానీ ఉండరాదు అన్నారు. ఎన్నికల నియమాలను గుర్తించి ప్రతి ఒక్కరు విధులను నిర్వర్తించాలని తెలిపారు. ఈయన వెంట వైద్యాధికారి జ్యోతి, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

ప్రశాంత ఎన్నికలకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరి సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు అన్నారు. పట్టణంలోని శ్రీరామ కళ్యాణ మండపంలో శనివారం ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు ఈవీఎం మిషన్లు, ఎన్నికల నియమావళిపై, వారికి కేటాయించిన విధులపై కలెక్టర్ డాక్టర్. శ్రీనివాసులు అవగాహన కల్పించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో గట్టి నిఘావేసి ఉంచాలన్నారు. శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి సంఘటనలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి, ఆళ్లగడ్డ తాహసిల్దార్ నజీర్ అహ్మద్, ఎంపీడీవో వెంకటరమణారెడ్డి, కమిషనర్ రమేష్ బాబు, ఎన్నికల డిటి చంద్రశేఖరయ్య, సిఐలు, ఎస్ఐలు, సెక్టోరల్ అధికారులు, నియోజకవర్గంలోని ఎంపీడీవోలు, తాహసిల్దారులు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

సైకిల్‌పై ఓటేసి టీడీపీని ఆధరించండి: కోట్ల

విశాలాంధ్ర - బేతంచెర్ల : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రి కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డిని ఆశీర్వదించాలని తనయ కోట్ల చిత్రమ్మ కోరారు.శనివారం 13 వార్డులోని పట్టణ ఎస్సి సెల్ అధ్య క్షుడు గూటం శివ ఆధ్వర్యంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు మహా శక్తి పథకం కింద నెలకురూ.15వేలు,రైతులకు ఏడాదికి రూ. 20 వేలు,తల్లికి వందనం రూ.15 వేలు, దీప పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు,బీసీల రక్షణ చట్టం,నిరుద్యోగ భృతి 3 వేలు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఇంటింటికి మంచినీరు కలిపిస్తామని అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడతాయని అన్నారు. సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,మండల సీనియర్ నాయకులు కోట్ల గిరిధర్ రెడ్డి, భీమేశ్వర్ రెడ్డి, జాక్రిలబేగ్, తిరుమలేష్ చౌదరి, రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీందర్ నాయక్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజ్,రూబెన్,కౌన్సిలర్ అంజి, సర్పంచు నాగరాజు, మోహన్ గౌడ్, దస్తగిరి, జనసేన నాయకులు చల్లా మద్దిలేటి స్వామి, నాగరాజు, మధు, రవి, మధు పాల్గొన్నారు.

బాల అకాడమీ పాఠశాలలో ముందస్తు హెూలీ సంబరాలు

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్‌: నంద్యాల పట్టణంలోని పార్క్ రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ పాఠశాలలో శనివారం ఘనంగా ముందస్తు హెూలీ సంబరాలను జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా పాఠశాల కరస్పాండెంట్ ఎం.జి.వి.రవీంద్రనాథ్, ప్రిన్సిపల్ మాధవీలత పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ హెూలీ వస్తుందంటే చాలు దేశమంతా పండుగ. దీపావళి తర్వాత దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హెూలీ ఒకటి. ఈ పండుగను సత్యయుగం నుండి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయి. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం. హెూలీని హెూలీకా పూర్ణిమగా వ్యవహరిస్తారన్నారు. రాక్షస రాజు హిరణ్యక శిపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణుమూర్తిని స్మరిస్తుంటాడు. దీనితో అతని సోదరి హెూలీకను పిలుస్తాడు. ఆమె ప్రహ్లాదుడిని మంటల్లోకి పడవేస్తే ఆ మంటల్లో ప్రహ్లాదుడు విష్ణు మాయతో ప్రాణాలతో బయటపడి ,హెూలిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో పడి చనిపోతుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు పసుపు,కుంకుమ,గంధంలను పూసుకొని రంగు నీరు చల్లుకొని ఆనందోత్సాహంలో తేలియాడారు. పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల జీవిత ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి

విశాలాంధ్ర -డోన్‌: యువత భగత్ సింగ్,రాజ్ గురు, సుఖ్‌దేవ్‌ల జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని మాజీ జాతీయ నాయకులు రామాంజ నేయులు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు అన్నారు. రవి అస్తమించిన బ్రిటీష్ సామ్రాజ్యవాదుల గుండెల్లో రైలు పరిగెత్తించి దేశంలో అన్ని కులమతాలకు స్వతంత్ర ఫలం దక్కాలని 23 సంవత్సరాల వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల 93 వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం డోన్ పట్టణంలోని వైష్ణవి కళాశాలలో ఏఐయస్ఎఫ్,ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. డోన్ మండల నాయకులు మనోజ్ అధ్యక్షతన భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల జీవితంలోని ముఖ్యమైన ఘటనలను, త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జాతీయ నాయకులు రామాంజనేయులు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రంగనాయుడు, ఏఐయస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సూర్య ప్రతాప్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రణాత్ యాదవ్, సీపీఐ పట్టణ కార్య దర్శి నారాయణలు మాట్లాడుతూ భగత్ సింగ్ భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు, ఢిల్లీ వీధిలో ఎర్ర కాగితాలు చల్లి ప్రజలను చైతన్య పరిచాడన్నారు. విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ఇచ్చింది భగత్‌సింగ్ అన్నారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో అతను ఒకడని కొనియాడారు. ఈ కారణంగానే షహీద్ భగత్ సింగ్‌గా కొనియాడబడుతున్నాడన్నారు. చదువుకున్న సందర్భంలో తనతో చదువుతోపాటు స్వతంత్ర ఉద్యమంలో, దేశ స్వతంత్రం ఉద్యమంలో ప్రాణాలు అర్పించడంలో కూడా రాజ్ గురు, సుఖ్ దేవ్ లు తోడున్నారని వారి స్నేహం, వారి పోరాటం ఈ దేశంలో ఉన్న ప్రత్యేక యువతకు ఆదర్శం తీసుకోవాలని సూచించారు. దేశద్రోహుల విగ్రహాలు, ఆర్ఎస్ఎస్ నాయకుల జీవిత చరిత్రలు కాకుండా స్వతంత్ర ఉద్యమంలో పాల్గొని ప్రాణాలర్పించిన స్వతంత్ర ఉద్యమకారుల యొక్క విగ్రహాలను వీధి-వీధికి వాడ-వాడకు ఏర్పాటు చేసి, విద్యార్థులు చదువుకునే పాఠ్యాంశాలలో వారి జీవిత చరిత్రలను ముఖ్యమైన ఘటలను ఎక్కించి బోధించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపే విధంగా విద్యార్థులు చైతన్యం కావాలని వారు విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు..

టీడీపీ కార్యకర్త మృతి

విశాలాంధ్ర - శిరివెళ్ల : శిరివెళ్ల మేజర్ గ్రామ పంచాయతీలోని తెలు గు పేటకు చెందిన ఆముదం నారాయణ అను టీడీపీ కార్యకర్త శనివారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ యువ నాయకుడు భూమ జగత్ విఖ్యాత రెడ్డి నారాయణ మృత దేహం పై పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను ఒదార్చి కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. మాజీ జడ్పీటీసీ యావా గుర్రప్ప, టీడీపీ నాయకుడు సగ్గేల నాగ లింగమయ్య, ఇతర టిడిపి నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

గుండెపోటుతో ఉపాధ్యాయుడు మృతి

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రభుత్వ ఉపాధ్యాయుడు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. షాషావలి పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ఇన్విజిలేటరుగా పట్టణంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ నందు విధులు నిర్వహిస్తూ అస్వస్థకు గురయ్యాడు. చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలించేలోపే గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. మండల పరిధిలోని యనకండ్ల గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన మృతికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మండల విద్యాధికారి స్వరూప సంతాపం తెలిపారు.

మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - నంద్యాల : ఈ నెల 28న నంద్యాలలో నిర్వహించనున్న మేమంతా సిద్ధం సభను విజయవంతం చేయాలని వైఎస్ఆర్సిపి పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం నంద్యాల పట్టణంలోని ఉదయానంద రెసిడెన్సి కాన్ఫరెన్స్ హాల్లో నంద్యాల జిల్లా వైసీపీ సమన్వయకర్త ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైసీపీ నంద్యాల అధ్యక్షుడు ఎమ్మెల్యే రాంభూపాల్ రెడ్డి అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి, ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యేలు శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి, గంగుల బిజేంద్రనాథ్ రెడ్డి, పరిశీలకులు మల్కి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర మార్క్ఫెడ్ చైర్మన్ పి పి నాగిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ కర్నూలు, నంద్యాల జిల్లాల కోఆర్డినేటర్ రామసుబ్బారెడ్డి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27న వైఎస్ఆర్సిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి "మేమంతా సిద్ధం" బస్సు యాత్ర సభను ఈనెల 27వ తేదిన ఇడుపులపాయలో ప్రారంభించి 28న నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించనున్న "మేమంతా సిద్ధం" బస్సు యాత్ర సభను విజయవంతం చేయాలని కోరారు. ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ ఫెడరేషన్ చైర్మన్ కల్లూరి రామలింగారెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, మాజీ జడ్పిటిసి సూర్య నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, అడ్వకేట్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు

పోషణ వలన ఆరోగ్య పుష్టి

విశాలాంధ్ర-వెలుగోడు: మహిళలు, పిల్లలు మంచి పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవడం వలన శరీర పుష్టి పెరుగుతుందని ఆయుర్వేద వైద్యుడు నాగరాజు తెలిపారు. కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం వెనుక గల అంగన్వాడీ సెంటర్ నందు పోషణ వలన కలుగు ఉపయోగాలపై ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం శనివారం జరిగింది. గైనకాలజిస్ట్ డా.సింధుప్రియ మహిళలల్లో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి తెలియజేశారు. టి.బి సూపరువైజర్ రాజు , ఆయుష్ కార్యాలయ సిబ్బంది ఇస్మాయిల్, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ వాసికి డాక్టరేట్

విశాలాంధ్ర-ఆళ్లగడ్డ : పట్టణానికి చెందిన షేక్ అల్లావుద్దీన్‌కు శ్రీకృష్ణదేవ రాయ యూనివర్సిటీ , అనంతపూరు నుంచి డాక్టరేట్ దక్కింది. ఎస్కే యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎం.వి. లక్ష్మయ్య పర్యవేక్షణలో మోడలింగ్ సీజనల్, ఇంటర్ అన్యువల్ వేరియబులిటీ ఆఫ్ అట్మాస్ఫియరిక్ కార్బన్డయాక్సైడ్, మీథేన్ ఓవర్ ఇండియన్ మాన్సూన్ రీజియన్(ఫిజిక్స్) అంశంపై పరిశోధన చేసినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారు. పరిశోధనలో భాగంగా అంతర్జాతీయ, జాతీయ సమావేశంలో 11 సార్లు పాల్గొని 9 పరిశోధన పత్రాలు ప్రచురించారు. హైదరాబాదులో నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, ఇస్రో లో పరిశోధన చేసి ,శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ లో అనంతపురంలో పీహెచ్డీ పూర్తి చేశారు. 2017 లో గేటు, ఏపీ సెట్, టీఎస్ సెట్ కూడా ఉత్తీర్ణత సాధించాడు. పేద కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి డాక్టరేట్ అందుకోవడంతో స్నేహితులు కుటుంబ సభ్యులు అల్లావుద్దీన్ ను అభినందించారు.

జర్నలిస్టుల సమస్యలు పరిష్కారించాలంటూ మంత్రి బుగ్గనకు వినతి

విశాలాంధ్ర - నంద్యాల : భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ మార్చ్ 23న జర్నలిస్టుల కోర్కెలదినం సందర్భంగా నంద్యాల ఎపియుడబ్లుజె ఆధ్వర్యంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి, వైకాపా జిల్లా అధ్యక్షుడు, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిలకు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎపియుడబ్లుజె జిల్లా అధ్యక్షుడు మధుబాబు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు చలం బాబు ఏపీడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఉస్మాన్ బాష, గౌరవాధ్యక్షులు కనకరాజులు మాట్లాడుతూ సర్దార్ భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ మార్చ్ 23 వ తేదీన దేశవ్యాప్తంగా జరప తలపెట్టిన జర్నలిస్టుల కోర్కెల దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ పిలుపు మేరకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందజేశామన్నారు. దేశంలో ప్రింట్, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా అపారంగా విస్తరించడంతో మీడియా స్వరూప స్వభావాలలో వచ్చిన మార్పులను దృష్టిలో ఉంచుకుని మీడియా స్థితిగతులను అధ్యయనం చేయడానికి "మీడియా కమిషన్" ఏర్పాటు చేయాలని, మీడియా సిబ్బందిపై, మీడియా సంస్థలపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో మీడియా భద్రత కోసం వెంటనే ఒక ప్రత్యేకచట్టం చేయాలన్నారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌కు వినతిపత్రం అందజేశామన్నారు. ఈ సందర్భంగా వైకాపా, టీడీపీ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల డిమాండ్లను తాము అధిష్టానం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

దిగువ అహెూబిలంలో కన్నుల పండుగగా కళ్యాణోత్సవం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్య క్షేత్రమైన అహెూబిలంలో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా దిగువ అహెూబిలంలో శనివారం రాత్రి ప్రహ్లాద వరద స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్సవం కడు రమణీయంగా జరిగింది. వేలాది మంది భక్తులు తిలకిస్తుండగా ఉత్సవ మూర్తులు ప్రహ్లాద వరద స్వామి అమృతవల్లి అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి ఎదుర్కోల కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు నిర్వహించిన ఎదుర్కోల కార్యక్రమం భక్తులను అలరించింది. తిరుమల తిరుపతి దేవస్థానముల వారు అహెూబిలం పీఠాధిపతి సమక్షంలో పట్టువస్త్రాలను అందజేశారు. కళ్యాణోత్సవానికి ఉభయ దారులుగా పద్మశాలి సంఘం వారు పాల్గొన్నారు. కళ్యాణ మండపానికి చేరుకున్న ఉత్సవ మూర్తులకు ప్రధానార్చకులు వేణుగోపాల ఆచార్యులు ఆధ్వర్యంలో వేద మంత్రాల మధ్య కంకణ ధారణ, జీలకర్ర బెల్లం, మాంగల్య ధారణ కార్యక్రమం చూడముచ్చటగా జరిగింది. అహెూబిలం 46వ పీఠాధిపతి కళ్యాణం వీక్షిస్తుండగా స్వామి అమ్మవార్ల పేరిట అర్చకులు పాదాల చెంతన ముత్యాల తలంబ్రాలు పోశారు.

ప్రజా ఉద్యమ నాయకుడు, ప్రముఖ సీనియర్ పాత్రికేయులు తలారి వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర - మహానంది : ప్రజాపోరాటాల ఉద్యమ నాయకుడు. ప్రముఖ పాత్రికేయుడు కామ్రేడ్ తలారి వెంకటేశ్వర్లు అని సీపీఐ నాయకులు తెలిపారు. ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, మండల కార్యదర్శి ఆర్ సామేలు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న సిపిఐ మండల సహాయ కార్యదర్శి తుపాకుల వెంకటేశ్వర్లు, మహేశ్వరమ్మలు మాట్లాడుతూ మహానంది మండలంలో బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ పేద ప్రజలకు సాగు భూములు ఇండ్ల స్థలాలకై భూ పోరాటాలు నిర్వహించారని అన్నారు.మహానంది మండలంలో అల్లినగరం, పుట్టుపల్లె, అబ్బీపురం గిరిజన కాలనీ లాంటి అనేక గ్రామాలను నిర్మించిన ప్రజా ఉద్యమ నాయకుడు కామ్రేడ్ టి వెంకటేశ్వర్లు అని కొనియాడారు. మహానంది మండలం సిపిఐ మండల కార్యదర్శిగా తలారి వెంకటేశుర్లు ఒకవైపు ప్రజా ఉద్యమాలు నిర్వహిస్తూ మరోవైపు ప్రభుత్వానికి ప్రజలు కు అనుసంధానమైన పాత్రికేయుడుగా నిర్వహిస్తూ ప్రభుత్వ అధికారుల అవినీతి అక్రమాలను వెలికి తీసి వారిలో మార్పు వచ్చేలా చేసిన సీనియర్ పాత్రికేయుడుగా విధులు నిర్వహించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. సీపీఐ నాయకులు లక్ష్మయ్య, నర్సిం హులు, చిన్న ఆంజనేయులు, హుసేని, మహిళా నాయకురాలు లక్ష్మీదేవి, దుర్గమ్మ, మద్దమ్మ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన యనకండ్ల ఎస్సీ కాలనీ వాసులు

విశాలాంధ్ర - బనగానపల్లె: మండలం యనకండ్ల గ్రామం నుంచి వైసీపీ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. వైసీపీ కీలక నేతలు, కార్యకర్తలు యనకండ్ల ఎస్సీ కాలనీ వాసులు నంద్యాల జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు బొబ్బల గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో తాటికాయల తిరుపాల్, తాటికాయల మధు, నాగ పుల్లయ్య, తాటికాయల భాస్కర్, సన్నంపాటి ఓబులేసు, తాటికాయల సుధాకర్, గున్నపాటి బాల ఓబయ్య,కోక్కల కుళయి, కోక్కల హనుమంతు, కొక్కల దశరథి, తిక్కోళ్ల రాముడు, తిక్కోళ్ల లక్ష్మయ్య, తిక్కకోళ్ల భాస్కర్, జమ్మి నాగపులయ్య, జమ్మి శ్రీనివాసులు, గంధం తిరుపత్తయ్య, బరుగొళ్ళ రవి, బరుగొళ్ళ రామకృష్ణ, కొమ్ముళ్ళ బలరాముడు, కొక్కుళ్ళ రాజక్క, ముద్దరం రామాంజనేయులు, ముద్దారం సంజీవ, కైపా సుబ్బరాయుడు, ముత్తారం నాగరాజు, ముత్తారం పెద్ద నాగేంద్ర, వెంకటేశ్వర్లు, తాటికాయల మహేష్, దాదాపుగా ఎస్సీ కాలనీ కి చెందిన మొత్తం కుటుంబాలు బనగానపల్లె తెలుగు దేశం కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ జన్మనిచ్చిన ఊరు యనకండ్ల గ్రామాన్ని 2014లో ఎమ్మెల్యేగా గెలిచాక అన్ని రంగాలుగా అభివృద్ధి పరచడం జరిగింది, 2024లో ఎమ్మెల్యేగా ఎన్నికయినా తర్వాత యనకండ్ల గ్రామాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్ది జన్మనిచ్చిన ఊరి రుణాన్ని తీర్చుకుంటా అన్నారు.

యువతకు ఆదర్శం భగత్ సింగ్ : ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్‌: భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ 93వ వర్ధంతి సందర్భంగా శనివారం నంద్యాల పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయుడు మాట్లాడుతూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు ఆనాడు దేశ స్వాతంత్రం కోసం అలుపెరుగని పోరాటం చేసి నునూగూ మీసాల వయసులోనే ఉరికొయ్యలను ముద్దాడి భారత మాతకు విముక్తి కలిగించే పోరాటంలో తెల్లవాడి గుండెలను చీల్చి చెండాడిన వీర యోధులని కొనియాడారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న మాట్లడుతూ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ వారి పోరాట స్పూర్తితో కేంద్రంలో మతోన్మాద మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతాంగ కార్మిక, విధానాలను ప్రతిఘటించాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.బాబా ఫక్రుద్దీన్, ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య, సీపీఐ పట్టణ కార్యదర్శి కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్

A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్, న్యూఢిల్లీ -110013, ఇండియా

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, దాని నమోదిత కార్యాలయం A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్ న్యూ ఢిల్లీ - 110013, ఇండియా వద్ద కలిగి ఉండి దిగువ తెలిపిన ట్రాన్స్‌మిషన్ స్కీమ్స్ కోసం ప్రభుత్వంచే స్థాపించబడిన లేదా నిర్వహించబడిన లేదా ఆ విధంగా స్థాపించబడు లేదా నిర్వహించబడే టెలిగ్రాఫ్ అవసరార్థం టెలిగ్రాఫ్ లైన్స్ మరియు పోస్ట్ నెలకొల్పుటకు సంబంధించి భారతీయ టెలిగ్రాఫ్ చట్టం, 1885 క్రింద టెలిగ్రాఫ్ అథారిటీ కలిగి వున్న పనులు తగిన సమన్వయం కోసం అవసరమగు టెలిఫోనిక్ లేదా టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్స్ అవసరార్థం లేదా విద్యుత్‌శక్తి ట్రాన్స్‌మిషన్ కోసం ఎలక్ట్రిక్ లైన్స్ లేదా ఎలక్ట్రిక్ ప్లాంట్ స్థాపన కోసం మరియు ఆ తరువాత పనిచేయించుట, ఆపరేషన్ నిర్వహణ మరియు ఇతర పనులకు గాను సర్వే, నిర్మాణం, స్థాపన, తనిఖీ, నెలకొల్పుట మరియు ఇతర పనులు చేపట్టుటకు గాను విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 164 క్రింద అన్ని అధికారములు తమకు సంక్రమింపచేయమని కోరుతూ భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేయుటకు ఉద్దేశిస్తోంది.

ట్రాన్స్‌మిషన్ స్కీము పేరు: ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, నంద్యాలలోని **AM** గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి యొక్క (989 మెగావాట్ల హైబ్రిడ్ పవర్ ప్రాజెక్ట్) 675 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్ మరియు 314 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్ కు ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ ద్వారా కనెక్టివిటీ ఏర్పాటునకు.

ఈ పథకం క్రింద చేయబడు పనుల వివరములు:-

ఎ) మెస్సర్స్ గ్రీన్‌కో AP01 IREP ప్రైవేట్ లిమిటెడ్ మరియు మెస్సర్స్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, కాల్వ గ్రామం వద్ద సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ (CPSS) ద్వారా 400 **KV** సామర్థ్యం గల టెర్మినల్ బే లను స్థాపించుటకు

బి) 400 **KV** CPSS నుండి 765/400 **KV PGCIL** కర్నూలు కొత్త సబ్‌స్టేషన్‌కు 400 **KV S/C** ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (క్వాడ్ ఎసిఎస్ఆర్ మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 12 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను

సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ నుండి పూలింగ్ సబ్ స్టేషన్‌ల మధ్య అంతర్గత కనెక్షన్‌లు

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, పాణ్యం మండలంలోని, ఆలమూరు గ్రామం లో 400/33 **KV** సోలార్ పూలింగ్ సబ్‌స్టేషన్ స్థాపన

బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, కోడుమూరు మండలంలోని, క్రిష్ణాపురం గామంలో 400/33 **KV** విండ్ పూలింగ్ సబ్‌స్టేషన్ స్థాపన

సి) 400/33 **KV Solar PSS** నుండి 400 **KV** సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ కు 400 **KV S/C** ట్రాన్స్‌మిషన్ లైను (డిసి టవర్లపై) (ట్విన్ **ACSR** మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 24.6 కి.మీ పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను

డి) 400/33KV Wind PSS నుండి 400 **KV** లకు సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ 400 **KV S/C** ట్రాన్స్‌మిషన్ లైను (డిసి టవర్లపై) (ట్విన్ **ACSR** మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 50.5 కి.మీ పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను

పైన పేర్కొన్న పవర్ ఎవాక్యుయేషన్/ కనెక్టివిటీ సిస్టమ్ ఫైల్ నెం.CTU/S/5/Conn 2200000012 డివిజన్ లెటర్ నెం.25-17/38/2023-పిజి తేది: 06 అక్టోబర్, 2023 ప్రకారం విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్68(1) క్రింద ప్రభుత్వ ఆమోదమును ఇప్పటికే పొందినది.

పైన పేర్కొన్న పథకం క్రింద కవర్ చేయబడిన ట్రాన్స్‌మిషన్ లైన్ కనెక్టివిటీ సిస్టమ్ ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల మరియు కర్నూలు జిల్లాలోని దిగువ తెలిపిన గ్రామాలు పట్టణాలు మరియు నగరాల ద్వారా/ మీదుగా/ చుట్టూ మరియు మధ్యగా వెళుతుంది.

1) 400 **KV CPSS** నుండి 765/400 **KV - PGCIL** కర్నూలు కొత్త సబ్‌స్టేషన్‌కు 400 **KV S/C** ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (క్వాడ్ **ACSR** మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 12 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను.**రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్**

వ.నెం.	గ్రామం పేరు	తహశీల్	జిల్లా
1.	కాలవ, హుస్సేన్‌పురం, తిప్పాయపల్లె, ఓర్వకల్	ఓర్వకల్	కర్నూలు జిల్లా

2) 400/33 **KV** సోలార్ PSS నుండి 400 **KV**లకు సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ 400 **KV S/C** ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (ట్విన్ **ACSR** మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 24.6 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను **రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్**

వ.నెం	గ్రామం పేరు	తహశీల్	జిల్లా
1.	కందికాయపల్లి, సిమెంట్‌నగర్	పాణ్యం	నంద్యాల
2.	బుగ్గానిపల్లి, చిన్నమెండ్లకొండ, సుగాలి తాండా, గుర్రమానుకొండ	బేతంచర్ల	నంద్యాల
3.	వెంకటాపురం, కొమరవోలు, చిన్నంశెట్టిపల్లి, సోమయాజులపల్లి, గూడెంబాయి తాండ, కాలవ, హుస్సేన్‌పురం	ఓర్వకల్	కర్నూలు

3) 400/33 **KV** విండ్ **PSS** నుండి 400**KV** లకు సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ 400 **KV S/C** ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (ట్విన్ **ACSR** మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 50.5 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను . **రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్**

వ.నెం.	గ్రామం పేరు	తహశీల్	జిల్లా
1.	క్రిష్ణాపురం,ముడుములగుర్తి, గోరంట్ల, రామాపురం, కొండాపురం, లద్దగిరి	కొడుమూరు	కర్నూలు
2.	ఇర్రబాదు, మన్నెకుంట, ఎర్రగుడి, తాళ్ళగోకులపాడు,	క్రిష్ణగిరి	కర్నూలు
3.	కొంగన్నపాడు, ఉల్లిందకొండ, ఎర్రకట్టువ,లంబాడి తాండా	కల్లూరు	కర్నూలు
4.	మల్లేపల్లి, పూలగుమ్మి, కలుగొట్ల, అల్లుగుండు	వెల్దుర్తి	కర్నూలు
5.	ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, పాలకొలను, హుస్సేన్‌పురం, కాలవ	ఓర్వకల్	కర్నూలు

రూట్ ఎలైన్‌మెంట్ కాపీ సంబంధిత అధికారి కార్యాలయంలో లభించును. ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి రెండు నెలలలోగా ప్రతిపాదిత ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌పైన వ్రాతపూర్వకముగా అభిప్రాయాలు/ అభ్యర్థనలు చేసుకోవలసినదిగా ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది. తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణల కోసం సంప్రదించండి

పేరు : శ్రీ క్రిష్ణెందురాయ్ చౌదరి
హోదా : సీనియర్ జనరల్ మేనేజర్
ఆఫీస్ చిరునామా : మైహోమ్ ట్విట్జా, 5వ అంతస్తు, ప్లాటు నెం.30/ఎ, సర్వేనెం.83/1రు, ఎపిఐఐసి నాలెడ్జ్ సిటీ ఆఫ్ రాయదుర్గ్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500081
ఈమెయిల్ : krishnenduroy.chowdhury@arcelormittal.com
ఫోన్ నెంబరు : +91 9602099208

విశాలాంధ్ర కర్నూలు

www.visalaandhra.com

కర్నూలు, ఆదివారం 24 మార్చి, 2024

భగత్‌సింగ్ 93వ వర్ధంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ వద్దనున్న గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తుల ప్రదర్శన చేస్తున్న సీపీఐ, సీపీఐ(ఎం), ఏపీ రైతు సంఘం, ఏఐటీయూసీ, సీఐటీయూ, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు జగన్నాథం, ఎస్ఎన్ రసూల్, మునెప్ప, రామకృష్ణా రెడ్డి, చంద్ర శేఖర్, ప్రభాకర్ రెడ్డి రామకృష్ణ తదితరులు

భగత్‌సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేపడుదాం : పి.రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: స్వాతంత్ర్య సమర యోధులు, విప్లవ యువ కిశోరం సర్దార్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు చేపడదామని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పి.రామచంద్రయ్య పిలుపునిచ్చారు. రైతు సంఘాలు, కార్మిక సంఘాలు, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక నాలుగు స్తంభాల మండపం దగ్గర సర్దార్ భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్,ల చిత్ర పటాలకు నాయకులు పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. పి.రామ చంద్రయ్య మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం నునుగు మీసాల ప్రాయంలోనే ఉరి స్తంభాన్ని ముద్దాడిన విప్లవ యువకిశోరా లు సర్దార్ భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్ లని, వారి పోరాట స్ఫూర్తితో కేంద్రంలో మతో న్మాద మోడీ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక, రైతాంగ కార్మిక, విధానాలను ప్రతిఘటిం చాల్సిన ఆవశ్యకత ఏర్పడిందన్నారు. గతంలో ఉన్న కార్మిక చట్టాలను యధావిధిగా కొన సాగించాలని, వ్యవసాయ చట్టాలను రద్దు చేసి, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కు చట్టబద్ధత కల్పించాలని ఢిల్లీలో రైతాంగ, కార్మిక సంఘాలు చేస్తున్న ఉద్యమానికి సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నామన్నారు. త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో కేంద్రంలో మోడీని, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిలను ఇంటికి సాగ నంపి, ఇండియా కూటమిని గెలిపించు కునేందుకు రైతులు, కార్మికులు, వ్యవసాయ కూలీలు, మహిళలు, యువజన, విద్యార్థి సంఘాలు కృషి చేయాలన్నారు. సీపీఐ మండల కార్యదర్శి డి. రాజా సాహెబ్ అధ్య క్షతన జరిగిన కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి

రామాంజనేయులు, తుగ్గలి మండల కార్యదర్శి సుల్తాన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష ,కార్యదర్శులు నెట్టికం టయ్యా, రంగన్న, సీపీఐ జిల్లా సమితి సభ్యు లు సురేంద్ర కుమార్, గురుదాస్, కారన్న, సిపిఎం మండల కార్యదర్శి రంగారెడ్డి, సీపీఐ, సిపిఎం ప్రజాసంఘాల నాయకులు గుండు బాష, మాదన్న, పెద్దముని, రాజప్ప, రవి, దస్త గిరి, వెంకటేశ్వరరెడ్డి, గోపాల్ పాల్గొన్నారు.

మేకడోణ సర్పంచ్ కృష్ణగౌడ్ మృతి

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధిలోని మేకడోణ గ్రామానికి చెందిన సర్పంచ్ ఈడిగె కృష్ణగౌడ్ (80) అనారోగ్యంతో శనివారం కన్నుమూశారు. మృతుడు కృష్ణగౌడ్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండేవారు. అయితే 15 రోజుల క్రితం నుండి అనారోగ్యం పూర్తిగా క్షీణించడంతో కృష్ణ గౌడ్ కోలుకోలేక మృతి చెందారు. గ్రామ సర్పంచ్ మృతికి వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ రెడ్డి, రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ జేఏసీ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, దొడ్డిమేకల గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్, పెద్దకడబూరు గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, వైసీపీ నేతలు గజేంద్రరెడ్డి, విజేయేంద్రరెడ్డి, శివ రామిరెడ్డి, పూజారి ఈరన్న, ముక్కరన్న, అర్లప్ప, జాము మూకయ్య ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సమరశీల పోరాటాలకు సిద్ధంకండి : పి. రామచంద్రయ్య

విశాలాంధ్ర-పత్తికొండ: స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవ యువ కిశోరాలు సర్దార్ భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్‌ల ఆశయ సాధనకై సమరశీల పోరాటాలు చేపట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామ చంద్రయ్య పిలుపునిచ్చారు. శనివారం భగత్ సింగ్ 93వ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని పత్తికొండలో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంక్విలాబ్- జిందాబాద్, విప్లవం-వర్ధిల్లాలి, భగత్ సింగ్ అమర్ హై అంటూ నినాదాలు చేస్తూ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ నుండి నాలుగు స్తంభాల కూడలి వరకు కాగడాల ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఆయన మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రోద్యమంలో సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల పాత్ర మరువలేనిది అన్నారు. నేటి యువత వారి ఆశయ సాధనకై ఉద్యమాలు చేపట్టాలని పిలుపు నిచ్చారు. ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, నియోజకవర్గ అధ్యక్షులు పెద్దయ్య,ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్, సిపిఐ పత్తికొండ,తుగ్గలి మండల కార్యదర్శులు డి. రాజా సాహెబ్, సుల్తాన్, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి కృష్ణయ్య, ప్రజా సంఘాల నాయకులు నజీర్, నెట్టికంటయ్య, గుండు బాష, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు రక్షణ చట్టం తీసుకురావాలి

విశాలాంధ్ర - ఆలూరు : జర్నలిస్టులకు రక్షణ చట్టాలు అమలు చేసి కనీస వేతనం అమలు చే యాలని కోరుతూ ఆలూరు ఏపీయూడబ్ల్యూజే తాలూకా అధ్యక్షులు సురేష్ అధ్వర్యంలో శనివారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో సేవ్ జర్నలిజం. సేవ్ డెమోక్రసీ అంటూ నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై, మీడియా సంస్థలపై దాడులు నియంత్రించాలన్నారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టులు సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు చేయాలన్నారు. తాలూకా కార్య దర్శి చంద్రబాబు, నాయకులు గోపాల్, నాగ్, అంజి, రామ్ మోహన్, నారాయణ స్వామి, ఎర్రి స్వామి, వీరేష్, రాజేష్ కన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

విశాలాంధ్ర -గోనెగండ్ల: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ పార్వతి, ఎంపీడీవో సోనీ బాయ్, ఎంఈవో నీల కంతలు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రమైన గోనెగండ్ల లో స్థానిక కస్తూరిబా పాఠశాల నుంచి బస్టాండ్ వరకు విద్యార్థినీలు తో ఆధికారులు ర్యాలీ తో ఓటు హక్కు వినియోగించుకోవాలి స్లోగన్స్ ద్వారా ప్రజలకు ఓటు హక్కు గురించి తెలియజేశారు .ఈ సంద ర్భంగా తహశీల్దార్ పార్వతి, ఎంపీడీవో సోనీ బాయ్, ఎంఈవో నీల కంతలు మాట్లాడుతూ 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని,ఓటు లేనివాళ్లు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయురాలు, ఆధికారులు పాల్గొన్నారు.

ఉమా మాధవ స్కూల్లో పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర - ఎడ్యుకేషన్‌ఆ స్థానిక సంతోష్ నగర్‌లోని ఉమా మాధవ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహింపబడింది. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య విచ్చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ బి. మాధవ కృష్ణ అధ్యక్షతన నిర్వహింపబడిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి జి. పుల్లయ్య విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేడు విద్య అనేక కోణాలు గా విస్తరిస్తోందని ,తల్లిదండ్రులు విద్యకు అత్యధిక ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలుపుతూ భారతదేశానికి శాస్త్ర సాంకేతిక రంగ నిపుణుల అవసరం ఎంతో ఉందన్నారు .ఏ విద్యార్థి అయితే దృఢ సంకల్పంతో చదువుతూ, తాము చదివే అంశాలపై పట్టు సాధిస్తారో అలాంటి ప్రతి విద్యార్థికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. చదువుకునే విద్యార్థుల సంఖ్య నానాటికి పెరుగుతున్నప్పటికీ, నైపుణ్యముగల విద్యార్థుల సంఖ్య పెరగటం లేదన్నారు. మనము ఏ రంగంలో పనిచేస్తున్నామో ఆ అందులో అపారమైన అనుభవం సంపాదించాలన్నారు.అనేక సాఫ్ట్ వేర్ కంపెనీలు వారికి కావలసిన నిపుణుల కోసం నిరంతరం వెతుకుతున్నాయన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగం ఎక్కడ వస్తుంది అన్న భావన మనలో ఉండకూడదు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

కర్నూలు కళా రంగం పెద్దాయన సర్విశెట్టి శ్రీనివాసులు ఇకలేరు

విశాలాంధ్ర - కర్నూలు : జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సర్విశెట్టి శ్రీనివాసులు (79) శనివారం ఉదయం 6 గంటలకు కర్నూలు నగరం నందలి హౌసింగ్ బోర్డ్ కాలనీ తన నివాసంలో అనారోగ్యంతో కన్నుమూశారు. సర్వీశెట్టి శ్రీనివాసులు కర్నూలు జిల్లా పరిషత్ సీఈఓగా పనిచేసే విశ్రాంత జీవితం కొనసాగిస్తూ కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి ఎందరో నూతన కళాకారులను తీర్చిదిద్దిన సీనియర్ సంగీత కళాకారులు, షిరిడి సాయిబాబా నాటక దర్శకులు, నటులు, సర్వేశెట్టి శ్రీనివాసులు

పూర్తిస్థాయి కళారంగానికి అంకితమై పనిచేసిన కర్నూలు జిల్లా రంగస్థలం పెద్దాయన. కర్నూలు జిల్లా రంగస్థల పెద్దాయన సర్విశెట్టి శ్రీనివాసులు నిరంతరం కళామతల్లి సేవలో కృషిచేసిన గొప్ప కళాశక్తి. ఆయన లేని లోటు నిజంగా బాధాకరం. కర్నూలు జిల్లా రంగస్థల సీనియర్ కళాకారులు సిహెచ్ చంద్రన్న, కర్నూలు జిల్లా రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పెరికలపాటి హనుమంతరావు చౌదరి, కర్నూలు కళాకారుల సేవా సంఘం అధ్యక్షులు బైలుప్పల షఫీయుల్లా, కర్నూలు రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం సీనియర్ సభ్యులు సయ్యద్ రోషనలి, సిబి అజయ్ కుమార్, కర్నూలు కళాకారులు వివి రమణాచారి నాగరాజు రామకేశవులు ప్రహ్లాద షేక్షావలి ఆంజనేయులు పార్వతయ్య డీ పుల్లయ్య పాల్గొని కీర్తిశేషులు సర్విశెట్టి శ్రీనివాసులు పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

అక్రమ మద్యం, నాటు సారా స్వాధీనం

విశాలాంధ్ర- కోడుమూరు : సి. బెలగల్, గూడూరు మండలాల పరిధిలోని ఎనగండ్ల, నాగలాపురం గ్రామాల పరిధిలో కర్ణాటక అక్రమ మద్యం తరలిస్తున్న, నాటుసారా కలిగి ఉన్న వ్యక్తి పైన దాడులు నిర్వహించి అక్రమ మద్యాన్ని, నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సిఐ రామాం జనేయులు తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లా డుతూ శనివారం ఉదయం సి.బెలగల్ మండలంలోని రంగాపురం గ్రామం నుంచి ఎనగండ్ల వెళ్లే దారిలో ఒక మోటార్ సైకిల్ వాహనంపై 4 కేసులలో 384 టెట్రా ప్యాకెట్ల కర్ణాటక రాష్ట్రానికి చెందిన అక్రమ మద్యం తరలిస్తుండగాపట్టుకున్నట్లు తెలిపారు. చెప్పారు. దాడులలో ఎస్ఐ అలిబేగ్,హెడ్ కానిస్టేబుల్ హనుమంతు, సిబ్బంది శంకర్ నాయక్, విరూపాక్షి రెడ్డి, వెంకటేష్ నాయక్, అన్సర్ బాష పాల్గొన్నారు.

వైభవంగా ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

విశాలాంధ్ర -కర్నూలు సిటీ : నగరాశివారులోని చిన్నటేకురు కేజేఆర్ సిటీ ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రాంగణం నందు శనివారం ఎక్సెల్లా వార్షిక దినోత్సవ వేడుకలను అత్యంత సంబరంగా నిర్వహించారు. ఈ ఏడాది మన ప్రియతమ భారతదేశ స్వాతంత్ర్య మానవజాతి పరిణామాన్ని ప్రదర్శించు ప్రయాణాన్ని కొనసాగించటం మాకు గర్వకారణంగా ఉందని, ఈ వేడుక మన గొప్ప చరిత్ర మరియు మనం సాధించిన అద్భుత విజయాలకు వేదికగా నిలిచినదని పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎస్. జస్మిత్ సేఖాన్ వివరించారు. ముఖ్య అతిథి మాట్లాడుతూ కేజె రెడ్డి మాట్లాడుతూ విద్యారంగంలో యాజమాన్యం చూపుతున్న అద్భుతమైన చొరవను, దేశ నిర్మాణంతో వారు పోషిస్తున్న కీల పాత్రను అభినందించారు. ఇంటర్నేషనల్ డిల్లీ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన న్న సాంస్కృతిక, నృత్య ప్రదర్శనలు పలువురి ప్రశంసలు అందుకున్నాయి.

జర్నలిస్టుల సమస్యలను మ్యానిఫెస్టోలో చేర్చాలి : ఏపీయూడబ్ల్యూజే

- మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి
- జర్నలిస్టుల, మీడియా సంస్థల భద్రతకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి
- మజీదియా వేజ్ బోర్డు సిఫారసులను అమలు చేయాలి
- ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో గాంధీకి వినతి పత్రం అందజేత

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : జర్నలిస్టులు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని అన్ని రాజకీయ పార్టీలు తమ. మ్యానిఫెస్టోలో చేర్చాలని ఐజేయూ జాతీయ సమితి సభ్యులు జీ కొండప్ప, కే నాగరాజు, సీనియర్ జర్నలిస్ట్ చంద్ర శేఖర్, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈఎన్ రాజు, శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుంకన్న డిమాండ్ చేశారు. ప్రముఖ జర్నలిస్ట్, స్వాతంత్ర్య సమర యోధులు సర్దార్ షహీద్ భగత్ సింగ్ అమరత్వాన్ని స్మరిస్తూ.. ఐజేయూ పిలుపు మేరకు ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల కోరికల దినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రింట్ మీడియా ఉండేదని, ప్రస్తుత ప్రింట్ మీడియాతో పాటు ఎలక్ట్రానిక్, యూట్యూబ్, సోషల్ మీడియా అంటూ పరిధి పెరిగిందని అన్నారు. అయితే మీడియాని పర్యవేక్షించేందుకు మీడియా కమిషన్ మాత్రం ఏర్పాటు చేయలేదన్నారు. 1978, 1982 లో ఏర్పాటు చేసిందే అన్నారు. జర్నలిస్టుల, మీడియా సంస్థల పై రోజు రోజుకు దాడులు పెరిగి పోతున్నాయని, రక్షణకు జాతీయ స్థాయిలో రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న ఉద్యోగుల కు మాత్రం ఇప్పటికే మూడు సార్లు వేతనాలు పెంచారని, జర్నలిస్టులకు మాత్రం ఇప్పటి వరకు ఒక్క సారి వేతనాలు పెంచలేదని చెప్పారు. జిల్లా సహాయ కార్యదర్శి శివరాజ్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చిరంజీవి, వీడియో గ్రాఫర్ ల అధ్యక్షుడు స్నేహల్, కార్యదర్శి కిరణ్, సీనియర్ రిపోర్టర్స్ శ్రీనాథ్ రెడ్డి, మగ్బుల్, హుసేన్, రఘు, సురేష్, రాజు, అసిఫ్, సుధాకర్, ఫోటో, వీడియో గ్రాఫర్స్ మధు, రామ్మోహన్, రమేష్,సురేష్,శేఖర్ గంగాధర్, తదితరులు పాల్గన్నారు.

టోల్ ప్లాజా దగ్గర బంగారు నగలు దోచుకెళ్లిన దొంగలు

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని అమకతాడు టోల్ ప్లాజా దగ్గర దొంగలు పడి బంగారు నగలు చోరీ చేసినట్లు ఎస్సై చంద్రశేఖర్ రెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ అనంతపురం జిల్లా, కదిరి పట్టణానికి చెందిన రాయపెద్ద భాగ్యలక్ష్మి భర్త ఫణీంద్ర శర్మ ఇరువురు హైదరాబాదులో గృహ ప్రవేశానికి వెళ్లారన్నారు. తిరిగి కదిరికి ప్రయాణమై వస్తుండగా డ్రైవర్ నిద్ర వస్తుందని చెప్పడంతో అమకతాడు టోల్ ప్లాజా దగ్గర భద్రత ఉంటుందని ప్రక్కకు కారు ఆపుకొని నిద్రపోయారన్నారు. తెల్లవారు జామున 3 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు కారులో నిద్రిస్తున్న భాగ్యలక్ష్మి ఆభరణాలను లాగుతుండగా మెలకువ వచ్చిన ఆమె ఒక్కసారిగా కేకలు వేయడంతో దొంగలు బలవంతంగా లాక్కొని వెళ్లినట్లు ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు.. దొంగిలించిన నగలు తాళిబొట్టు గొలుసు 3 తులాలు ,నల్లపూసల దండ అరతులం, నెక్లెస్ బంగారు గొలుసు ఒకటిన్నర తులం వీటి విలువ మొత్తం రూ. 2.30 లక్షలు ఉంటాయని ఆయన తెలిపారు. కదిరి పట్టణానికి చెందిన ఆర్.భాగ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. వాహనాలు టోల్ ప్లాజా దగ్గరకు వచ్చినప్పుడు స్లోగా డ్రైవింగ్ ఉంటుంది కనుక టోల్ ప్లాజా దగ్గర నిద్రిస్తున్నప్పుడు ప్రయాణికుల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు.

భగత్ సింగ్ ఆశయాలు కొనసాగిస్తాం : సీపీఐ

విశాలాంధ్ర - కర్నూలు : భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం సీఆర్ భవన్‌లో భగత్ సింగ్ 93వ వర్ధంగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీపీఐ నగర సహాయ కార్యదర్శి సీ మహేష్ అధ్యక్షతన భగత్ సింగ్ వర్ధంతి కార్యాక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి నాగరాజులు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామ కృష్ణారెడ్డి ప్రసంగిస్తూ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌లు దేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టి దేశం కోసం ప్రాణాలు వదలి వీరులుగా నిలిచిపోయారని కొనియాడారు. దేశాన్ని హిందుత్వం పేరుతో బిజెపి, ఆర్ ఎస్ ఎస్ లు సర్వనాశనం చేస్తున్నాయని ఆరోపించారు. మరో మారు బిజెపి అధికారంలోకి వస్తే దేశానికి పెను ముప్పు ఏర్పడుతుందన్నారు. నేటి యువత భగత్ సింగ్ ఆశయాలకు అనుగుణంగా నడవాలని ఆయన ఆశయన సాధన కోసం కృషిచేయాలని కోరారు. సీపీఐ నాయకు సురేంద్ర, సీపీఐ ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్ ఆశయాలను కొనసాగించాలి

విశాలాంధ్ర -కర్నూలు : స్వాతంత్ర సమర యోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల 93వ వర్ధంతిని శనివారం శ్రీరామచంద్ర నగర్‌నందు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘంరాష్ట్ర నాయకులు జగన్నాథం ముఖ్యులుగా ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జగ న్నాథం మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్‌ల స్ఫూర్తితో అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు. నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు. యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి

నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప శాఖ రామాంజనేయులు, కస్తూరి నగర్ శాఖ నుండి కాజా ముని ముజఫర్ నగర్ శాఖ నుండి తదితరులు పాల్గొన్నారు.

మిర్చికి గిట్టుబాటు ధర కల్పించాలి : సీపీఐ

విశాలాంధ్ర - ఆదోని రూరల్ : మిర్చి సాగుకు పెరిగిన పెట్టుబడును దృష్టిలో ఉంచుకొని కనీసం గిట్టుబాటు ధర కల్పించాలని కోరుతూ సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, పట్టణ కార్యదర్శి సుదర్శన్, పెద్దకడబూరు మండల కార్యదర్శి వీరేష్ లు శనివారం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి శాంత్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ పెట్టుబడుల భారం పెరిగాయి కానీ దిగుబడులు మాత్రం అంతంత మాత్రమే వచ్చాయని రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో బ్యాడ్గ,డీలక్స్,తేజ డీలక్స్,555 మొదలగు మిర్చి పంటలు పండిన సరైన ధరలు లేకపోవడంతో పెట్టిన పెట్టుబడులను కూడా చేతికందే పరిస్థితి కనిపించడం లేదన్నారు. మిర్చి సాగుకు రసాయనిక పిచికారి మందులు, ఎరువులు వాడే లక్షల రూపాయలు అప్పు మూట కట్టుకొని వలసలు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. ప్రభుత్వానికి ఏమాత్రం అయినా చిత్తశుద్ధి ఉంటే రైతులను ఆదుకోవాల్సిన పరిస్థితి ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నరసప్ప,ఎల్లప్ప, షేక్షావలి తిక్కన్న,కోసిగి మండల కార్యదర్శి గోపాల్, ఓంకార్ స్వామి తదితరులున్నారు.

బహిరంగ ప్రకటన

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్

A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్, న్యూఢిల్లీ -110013, ఇండియా

AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్, దాని నమోదిత కార్యాలయం A-74, నిజాముద్దీన్ ఈస్ట్, హుమాయూన్ టూంబ్ న్యూ ఢిల్లీ - 110013, ఇండియా వద్ద కలిగి ఉంది దిగువ తెలిపిన ట్రాన్స్‌మిషన్ స్కీమ్స్ కోసం ప్రభుత్వంచే స్థాపించబడిన లేదా నిర్వహించబడిన లేదా ఆ విధంగా స్థాపించబడు లేదా నిర్వహించబడే టెలిగ్రాఫ్ అవసరార్థం టెలిగ్రాఫ్ లైన్స్ మరియు పోస్ట్ నెలకొల్పుటకు సంబంధించి భారతీయ టెలిగ్రాఫ్ చట్టం, 1885 క్రింద టెలిగ్రాఫ్ అథారిటీ కలిగి వున్న పనులు తగిన సమన్వయం కోసం అవసరముగు టెలిఫోనిక్ లేదా టెలిగ్రాఫిక్ కమ్యూనికేషన్స్ అవసరార్థం లేదా విద్యుత్‌శక్తి ట్రాన్స్‌మిషన్ కోసం ఎలక్ట్రిక్ లైన్స్ లేదా ఎలక్ట్రిక్ ప్లాంట్ స్థాపన కోసం మరియు ఆ తరువాత పనిచేయించుట, ఆపరేషన్ నిర్వహణ మరియు ఇతర పనులకు గాను సర్వే, నిర్మాణం, స్థాపన, తనిఖీ, నెలకొల్పుట మరియు ఇతర పనులు చేపట్టుటకు గాను విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్ 164 క్రింద అన్ని అధికారములు తమకు సంక్రమింపచేయమని కోరుతూ భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేయుటకు ఉద్దేశిస్తోంది.

ట్రాన్స్‌మిషన్ స్కీము పేరు: ఆంధ్రప్రదేశ్, కర్నూలు జిల్లా, నంద్యాలలోని AM గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారి యొక్క (989 మెగావాట్ల హైబ్రిడ్ పవర్ ప్రాజెక్ట్) 675 మెగావాట్ల సోలార్ పవర్ ప్రాజెక్ట్ మరియు 314 మెగావాట్ల విండ్ పవర్ ప్రాజెక్ట్ కు ట్రాన్స్‌మిషన్ సిస్టమ్ ద్వారా కనెక్టివిటీ ఏర్పాటునకు.

ఈ పథకం క్రింద చేయబడు పనుల వివరములు:-

ఎ) మెస్సర్స్ గ్రీన్‌కో AP01 IREP ప్రైవేట్ లిమిటెడ్ మరియు మెస్సర్స్ గ్రీన్ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, కాల్వ గ్రామం వద్ద సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ (CPSS) ద్వారా 400 KV సామర్థ్యం గల టెర్మినల్ బే లను స్థాపించుటకు

బి) 400 KV CPSS నుండి 765/400 KV PGCIL కర్నూలు కొత్త సబ్‌స్టేషన్‌కు 400 KV S/C ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (క్వాడ్ ఎసిఎస్ఆర్ మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 12 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను

సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ నుండి పూలింగ్ సబ్ స్టేషన్‌ల మధ్య అంతర్గత కనెక్షన్‌లు

ఎ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, నంద్యాల జిల్లా, పాణ్యం మండలంలోని, అలమూరు గ్రామం లో 400/33 KV సోలార్ పూలింగ్ సబ్‌స్టేషన్ స్థాపన

బి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, కర్నూలు జిల్లా, కొడుమూరు మండలంలోని, క్రిష్ణాపురం గ్రామంలో 400/33 KV విండ్ పూలింగ్ సబ్‌స్టేషన్ స్థాపన

సి) 400/33 KV Solar PSS నుండి 400 KV సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ కు 400 KV S/C ట్రాన్స్‌మిషన్ లైను (డిసి టవర్లపై) (ట్విన్ ACSR మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 24.6 కి.మీ పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను

డి) 400/33KV Wind PSS నుండి 400 KV లకు సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ 400 KV S/C ట్రాన్స్‌మిషన్ లైను (డిసి టవర్లపై) (ట్విన్ ACSR మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 50.5 కి.మీ పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను

పైన పేర్కొన్న పవర్ ఎవాక్యుయేషన్/ కనెక్టివిటీ సిస్టమ్ ఫైల్ నెం.CTU/S/5/Conn 2200000012 డివిజన్ లెటర్ నెం.25-17/38/2023-పిజి తేది: 06 అక్టోబర్, 2023 ప్రకారం విద్యుత్ చట్టం 2003లోని సెక్షన్68(1) క్రింద ప్రభుత్వ ఆమోదమును ఇప్పటికే పొందినది.

పైన పేర్కొన్న పథకం క్రింద కవర్ చేయబడిన ట్రాన్స్‌మిషన్ లైన్ కనెక్టివిటీ సిస్టమ్ ఆంధ్రప్రదేశ్ లోని నంద్యాల మరియు కర్నూలు జిల్లాలోని దిగువ తెలిపిన గ్రామాలు పట్టణాలు మరియు నగరాల ద్వారా/ మీదుగా/ చుట్టూ మరియు మధ్యగా వెళుతుంది.

1) 400 KV CPSS నుండి 765/400 KV - PGCIL కర్నూలు కొత్త సబ్‌స్టేషన్‌కు 400 KV S/C ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (క్వాడ్ ACSR మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 12 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను.రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్

వ.నెం.	గ్రామం పేరు	తహశీల్	జిల్లా
1.	కాలవ, హుస్సేన్‌పురం, తిప్పాయపల్లె, ఓర్వకల్	ఓర్వకల్	కర్నూలు జిల్లా

2) 400/33 KV సోలార్ PSS నుండి 400 KVలకు సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ 400 KV S/C ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (ట్విన్ ACSR మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 24.6 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్

వ.నెం.	గ్రామం పేరు	తహశీల్	జిల్లా
1.	కందికాయపల్లి, సిమెంట్‌నగర్	పాణ్యం	నంద్యాల
2.	బుగ్గానిపల్లి, చిన్నమెండ్లకొండ, సుగాలి తాండా, గుర్రమానుకొండ	బేతంచర్ల	నంద్యాల
3.	వెంకటాపురం, కొమరవోలు, చిన్నంశెట్టిపల్లి, సోమయాజులపల్లి, గూడెంబాయి తాండ, కాలవ, హుస్సేన్‌పురం	ఓర్వకల్	కర్నూలు

3) 400/33 KV విండ్ PSS నుండి 400KV లకు సెంట్రల్ పూలింగ్ స్విచ్చింగ్ స్టేషన్ 400 KV S/C ట్రాన్స్‌మిషన్ లైన్ (డిసి టవర్లపై) (ట్విన్ ACSR మూస్ కండక్టర్ ద్వారా) సుమారు 50.5 కి.మీల పొడవు గల ట్రాన్స్‌మిషన్ లైను . రాష్ట్రం- ఆంధ్రప్రదేశ్

వ.నెం.	గ్రామం పేరు	తహశీల్	జిల్లా
1.	క్రిష్ణాపురం,ముడుమలగుర్తి, గోరంట్ల, రామాపురం, కొండాపురం, లద్దగిరి	కొడుమూరు	కర్నూలు
2.	ఇర్రబాడు, మన్నెకుంట, ఎర్రగుడి, తాళ్ళగోకులపాడు,	క్రిష్ణగిరి	కర్నూలు
3.	కొంగన్నపాడు, ఉల్లిందకొండ, ఎర్రకట్టువ,లంబాడీ తాండా	కల్లూరు	కర్నూలు
4.	మల్లేపల్లి, పూలగుమ్మి, కలుగొట్ల, అల్లుగుండు	వెల్దుర్తి	కర్నూలు
5.	ఉయ్యాలవాడ, ఉప్పలపాడు, పాలకొలను, హుస్సేన్‌పురం, కాలవ	ఓర్వకల్	కర్నూలు

రూట్ ఎలైన్‌మెంట్ కాపీ సంబంధిత అధికారి కార్యాలయంలో లభించును. ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి రెండు నెలలలోగా ప్రతిపాదిత ట్రాన్స్‌మిషన్ సిస్టమ్‌పైన వ్రాతపూర్వకముగా అభిప్రాయాలు/ అభ్యర్థనలు చేసుకోవలసినదిగా ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వబడినది. తదుపరి వివరాలు మరియు స్పష్టీకరణల కోసం సంప్రదించండి

పేరు : శ్రీ క్రిష్ణెందురాయ్ చౌదరి
హోదా : సీనియర్ జనరల్ మేనేజర్
ఆఫీస్ చిరునామా : మైహోమ్ ట్విట్జా, 5వ అంతస్తు, ప్లాటు నెం.30/ఎ, సర్వేనెం.83/1రు, ఏపిఐఐసి నాలెడ్జ్ సిటీ ఆఫ్ రాయదుర్గ్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్ - 500081
ఈమెయిల్ : krishnenduroy.chowdhury@arcelormittal.com
ఫోన్ నెంబరు : +91 9602099208

మరిన్ని వార్తలు E-PAPERలో